జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 14





2 లో..

కుక్కల దత్తత, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

# యూరియా కొరతతో రైతుల ఆగ్రహం . !! మోతె మండలంలో ఉద్రిక్తత..



11 లో..

## 232 కోట్ల రూపాయలతో పోలీస్

# క్వార్టర్స్ నిర్మాణం



8 లో..

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర వ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# శ్రీ మత్స్యగిరి ఆలయంలో కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేక పూజలు



**వలిగొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శని వారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి తోడ్కొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆశీర్వచనం చేసి ప్రసాదాలు మెమొంటో అందజేశారు.



## కుక్కలకు వాక్సినేషన్,

# స్టెరిలైజేషన్ అవసరం


దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.




2 లో..





8 లో..

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి

# కుక్కల దత్తత, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

కుక్కల దత్తత తో పాటు, వ్యాక్సినేషన్ చేసేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చేపట్టనున్న కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్నారాయణ్ అమిత్, పశు సంవర్ధక, మున్సిపల్, అధికారులతో కలిసి కుక్కల వ్యాక్సినేషన్, దత్తతకై ఏర్పాటు చేస్తున్న రాంనగర్ పార్కులో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా 13 న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులకు పోలీస్ డాగ్స్ ద్వారానే సెల్యూట్ తో పాటు, బొకేల అందజేత ఉంటుందని, అనంతరం కుక్కలకు ఇచ్చే వ్యాక్సినేషన్ ని ముఖ్య అతిథి



పరిశీలిస్తారని, దత్తత ఇచ్చే కుక్కల పరిశీలన, బెలూన్లు ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే పోలీస్ డాగ్ విన్యాసాలను తిలకిస్తారని



తెలిపారు. కుక్కల దత్తత అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం ఆ తర్వాత కార్యక్రమా ముగింపు ఉంటాయని, నల్గొండ జిల్లాలోని జంతు ప్రేమికులు ప్రత్యేకించి కుక్కలు దత్తత తీసుకోదల్చుకున్నవారు రాంనగర్ పార్క్ లో ఉదయం 7:30 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిడాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.



# కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ అవసరం

**దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తదితరులు**

**కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించిన మంత్రి, జిల్లా కలెక్టర్**

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరమని రాష్ట్ర రోడ్లు,







భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్నినల్గొండ జిల్లాలో నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. ఒకవైపు కుక్కల సంతతి పెరగకుండా




స్టెరిలైజేషన్ ఇస్తూనే, కుక్కలను కాపాడే ప్రయత్నం చేయాలని, ఎవరూ కుక్కలకు హాని చేయవద్దని, ఎట్టి పరిస్థితిలో చంపకూడదని అన్నారు. కుక్క కాట్ల పై ఇటీవలి సుప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలో సుమారు 40 వేల కుక్కలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తున్నదని, అయితే అమెరికా లాంటి దేశాల్లో కుక్కలను సైతం మనుషుల్లాగా చూస్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని, ప్రత్యేకించి కుక్కలకు ఫైవ్ స్టార్ హొటళ్లు ఉన్నాయని తెలిపారు. కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో



పూర్తి సహకారం ఇస్తామని, ప్రజలు కుక్కల బారిన పడకుండా ఉండేందుకుగాను కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వీధి కుక్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరిగిపోయి వాటి దాడులు ఎక్కువ అవుతున్నాయని, వాటిని నివారించేందుకు కుక్కల దత్తత వ్యాక్సినేషన్స్, స్టరీలైజేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహారాన్ని వీధుల్లో వేయడం, కుక్కలకు ఆహార పదార్థాలను అందించడం, తదితర కారణాలవల్ల కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఆహారాన్ని బయట పడవేయొద్దని కోరారు. కుక్కలను చంపడం నేరమని, అలా కాకుండా కుక్కల సంఖ్య పెరగకుండా స్టరీలైజేషన్ చేయడం వాక్సినేషన్ చేయడం వంటివి చేపట్టడం జరుగుతున్నదని, కుక్క కొరికిన వారు తప్పనిసరిగా రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, పెంపుడు కుక్కలకు ఇండ్లలో వ్యాక్సినేషన్ ఇప్పించాలని ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో 92000 గృహాలు ఉండగా, సుమారు 5000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరుఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే కుక్కల బెడద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్యక్రమంలో 49 కుక్కలను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మౌనిక, అడిషనల్ రమేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# 2007-08,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



నాగార్జునసాగర్,సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి

మండలంలో సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పెద్దవూర 2007–08 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం నాగార్జునసాగర్ యూత్ హాస్టల్ లో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ సలి కంటి వెంకటయ్య,ప్రధానోపాధ్యాయులు కర్ణ సైదిరెడ్డి లు మాట్లాడుతూ పాఠశాల దశనుండే విద్యార్థుల ప్రతిభ కనబడుతుంద న్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువుల గొప్పదనాన్ని తెలియజేశారు. తర్వాత గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ విద్యార్థులు అభినయ్,రూప, ప్రియాంక, ఆదిరాల శేఖర్,రమణ, మానస,నరేష్, పద్మ,జనార్ధన్, అంజలి, ఒజనే యులు, విజయలక్ష్మి,రేణుక,మల్లికార్జున్,సైదులు, పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయ సాధన కోసం సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు చేయాలి




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూసీతారాం ఏచూరి చిన్న వయసులోనే విద్యార్థి ఉద్యమం పట్ల ఆసక్తి పెంచుకొని ప్రజా ఉద్యమాల వైపు తన అడుగులు వేస్తూ దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదం కులం సామ్రాజ్యవాదంపై నిరంతర పోరాటాలు చేయడంలో ముందున్నారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం దేశంలో యువత పోరాటాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి, కోట అశోక్ పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి నాయకులు కృష్ణారెడ్డి దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

వలిగొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)




ఈ నెల 16,17 న జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలలో నిర్వహించనున్న వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16,17 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సభల్లో ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుంతల రోడ్డును చూశారు.. మరమ్మత్తులు మరిచారు

**రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి**

**నాలుగు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పి నేటికీ మొదలు పెట్టని వైనం**

**వాహనదారులు ప్రజలతో కలిసి మరొసారి ముఖ్యమంత్రి, మంత్రి అధికారులకు విజ్ఞప్తి**

**రోడ్డు మరమ్మత్తులకు అలుపెరుగని ప్రయత్నం చేస్తున్న జ్ఞాన సుందర్**



తుంగతుర్తి, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పరిస్థితి ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషాని అన్న సామెతకు నిదర్శనంగా నిలుస్తుంది. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు అనడానికి సాక్షాత్తు మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న గుంతలే నిదర్శనం. ఈ రోడ్ల పరిస్థితి పై టీపీసీసీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత చీఫ్ ఇంజనీర్లకు లేఖ రాసిన విషయం విధితమే. అట్టి లేక కు స్పందించిన రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారులకు రోడ్డు పరిస్థితిని పరిశీలించి త్వరితగతిన రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు ఈనెల 3వ తారీఖున వచ్చిన అధికారులు రోడ్డు పరిస్థితిని పరిశీలించి నాలుగు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ మొదలు పెట్టకపోవడంతో ఫోన్లో అధికారులను సంప్రదిస్తే ఈరోజు చేస్తాం... రేపు చేస్తాం అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జ్ఞాన సుందర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు,వాహనదారుల తో కలిసి నీటితో నిండి ఉన్న గుంతలను పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షానికి నీటితో నిండిపోయి ఉన్న గుంతలు ఎంత లోతు ఉన్నాయో తెలియక అటుగా వెళ్లే వాహనదారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత చీఫ్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ప్రజలు పలువురు వాహనదారులు మాట్లాడుతూ... ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్న నిత్యం ప్రజల మధ్య ఉంటూ వాటి పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలియజేస్తూ... తుంగతుర్తి మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతులకు అలుపెరగకుండా అహర్నిశలు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నారని తెలిపారు. జ్ఞాన సుందర్ ప్రయత్నాలు ఫలించి త్వరలో రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని రైతులను వేడుకున్నారు.

# ప్రభుత్వం అసమర్ధత వల్లనే రాష్టంలో యురియా కొరత- మాజీ ఎమ్మెల్యే నోముల

నిడమనూరు,సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత వల్లనే రాష్టంలో యురియా కొరత ఏర్పడిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆరోపించారు.తక్షణమే సిఎం రేవంత్ రెడ్డి యూరియా పై సమీక్ష నిర్వహించి రైతులకు యూరియా అందించాలని కోరారు.శనివారం నిడమనూరు మండల పరిధిలోని ముప్పారం–%ా%3 లిఫ్ట్ కెనాల్ సైడ్ వాల్స్ కూలిపోవడం వల్లన లిఫ్ట్ కింద 4800 ఎకరాలకు పంట పోలాలకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు . ఈ విషయంపై రైతులతో కలిసి ముప్పారం–



%ా%3 లిఫ్ట్ కెనాల్ ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముప్పారం –%ా%3 లిఫ్ట్ గత ఏడాది సెప్టెంబర్ లో కూలిపోతే ఇంతవరకు పనులు పూర్తి చేయని ప్రభుత్వం, అధికారులకు సూచించారు.టెండర్లు పూర్తైయిన ఇప్పటివరకు లిఫ్ట్ పై రివ్యూ నిర్వహించలేదని స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పై మండి పడ్డారు.తలాపున కృష్ణా ఉండి భారీ వర్షాలు కురుస్తున్నా ..కానీ నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు.రెండు నెలలలో పూర్తయ్యే లిఫ్టును ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా దొరక ఇబ్బంది పడుతుంటే రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రంలో లేని యూరియా కొరత తెలంగాణ రాష్ట్రంలో రావడం చేతకానితని దద్దమ్మ సీఎం రేవంత్ రెడ్డి వల్లే అన్నారు.గతంలో కేసిఆర్ రైతులకు ఏలా యూరియా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత వల్లే రాష్టంలో యూరియా కొరత,తక్షణమే రేవంత్ రెడ్డి యూరియా పై సమీక్ష నిర్వహించి రైతులకు యూరియా అందించాలి. రాష్ట్రంలో ఖరీఫ్ లో రైతులకు యూరియా దొరక ఇబ్బంది పడుతుంటే ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి వచ్చే సంవత్సరం కోసం రైతులు యూరియా దాచుకోవడం వల్లే కొరత ఏర్పండింది అనడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్,బొల్లం సైదులు, మెరుగు రామలింగయ్య, దాసు, నల్లమోతూ వెంకటేశ్వర్లు,ఉన్నం భాస్కర్, పిల్లి రాజు, కాట్నం నాగరాజు గౌడ్, జక్కుల శ్రీను, కదిరే కొండల్, కాట్నం నాగరాజు,కాట్నం సతీష్ గౌడ్, గౌరు సాయి, మామిడి శంకర్, కూరాకుల మణి, కూరాకుల శంకర్, పిల్లి మారుతి, రైతులు తదితర ,నాయకులు,పాల్గొన్నారు.



# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి):



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవంలో భాగంగా సిపిఐ ( ఎం) రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు ప్రతి శాఖలో జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కల్లూరు యాదమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ.. అందుకే అన్నారు పెద్దలు ముందు వచ్చిన చెవుల కంటే వెనక వచ్చిన కొమ్ములకే బలం ఎక్కువగా ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పిస్తే ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న సాయుధ తెలంగాణ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించడానికి ఈ ప్రభుత్వాలకు మనసు రావడం లేదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపించింది అసలు కమ్యూనిస్టులే అని, జైలు జీవితాలను సైతం లెక్కచేయకుండా తూటాలకు బలైంది కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, బిజెపి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారన్నారు. నేడు కుర్చీలో కూర్చొని రాజ భోగాలను అనుభవించేది ఒకరు, ఆనాడు తెలంగాణ రైతాంగ పోరాటం కోసం పోరాడింది కమ్యూనిస్టులే ప్రత్యేక తెలంగాణ కావాలని పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు. ముందుగా సిపిఐ ( ఎం ) జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, శ్రీను, మాధగోని సైదులు, దండు శంకరయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకర్, బొంగు లింగయ్య, వడ్డేపల్లి యాదయ్య, పొడిచేటి యాదగిరి, బిక్షం, నరసింహ, భారతమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

# యూరియా సంచి 500 కి విక్రస్తున్న గుత్తేదారులు.. పట్టించుకోని అధికారులు

**యూరియా రైతుకు అవసరం-దళారీకి ఆదాయం**

**రైతు జేబుకు చిల్లు-దళారీ జేబులు ఫుల్లు**

పాలకవీడు, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):

తెలంగాణాలో ఈ సారి రైతులు ముందుగానాట్లు వేయడానికి సమయాత్తం కావటం, ప్రకృతి కరుణించి దేశమంతటా వర్షాలు సమృద్ధిగా పడటం నదులు పొంగి పోర్లి డాములు నిండి సముద్రాల్లా తలపించటం, వెరసి రైతులు ముందుస్తుగా వరి నాట్లు పూర్తవటం జరిగింది. ప్రభుత్వం ముందు చూపు లేకపోవటమో, అధికారుల అలసత్వమో రైతులకు సకాలంలో యూరియా అందించటంలో ప్రభుత్వం కొంత ఆలస్యం చేయటంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.కేంద్రం నుండి వచ్చిన అర కోర యూరియాని ప్రభుత్వం సహకారసంఘాల ద్వారా వచ్చిన రైతులకు ఒకటి రెండు ఇస్తూ ఇంతవరకు నడిపించారు.గత 20రోజులనుండి తెలంగాణ అంతటా ఒక్కటే చర్చ, యూరియా దొరకటం లేదు అని రైతులు, మహిళలు, పిల్లలు, పిల్ల తల్లులు తో సహా సహకార సంఘాల వద్ద రాత్రి పూట వచ్చి, తెల్లవార జాము నే వచ్చి లైన్ లో నిలబడి యూరియా కోసం, తగవులా టలు, తన్నులాటలతో ఎంతో కొంత దొరికినకాడికి, మనిషికి ఒకటో, రెండో యూరియా కట్టలు దొరికినోళ్ళకి దొరికినయ్, దొరకనోళ్లకు దొరకలేదు, సోషల్ మీడియా లో ఎటుచుసిన యూరియా కి సంబందించిన వేడియోలు బాగా వైరల్ కావడం తో ప్రభుత్వం కేంద్రం తో మాట్లాడి యూరియా తెలంగాణకు అదనంగా 15000టన్నులు యూరియా ని తెపించటం జరిగింది.యూరియా ను ప్రజలందరికి అందుబాటులో ఉండాలనే సదు ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఫర్టిలైజర్స్ కి, మనగ్రోమోర్ సెంటర్ లకు అనుమతులు ఇవ్వటం జరిగింది. రైతుల నుండి డిమాండ్ అధికంగా ఉండటంతో ఫర్టిలైజర్స్, మనగ్రోమోర్ వాళ్ళు అధిక లాభర్జన ధ్యేయంగా ఒక్కో యూరియా కట్ట ను 450 నుండి 500రూపాయలకు అమ్ముతున్నారు. అంతేకాకుండా అమ్ముడు



పోని గుళికలు, పైమందులు కొంటేనే ఇస్తాము అని లింకు



పెట్టి రైతులను దోచుకొంటున్నారని రైతులు వాపోతున్నారు. ఈ వ్యవహారం అన్ని మండలాల్లో జరుగుతున్నదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

గరిడేపల్లి,సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):

డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ పొగాకు మత్తు పదార్థాల పై విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు.గంజాయి,మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు



పడకూడదన్నారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.నో డ్రగ్స్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

నాగారం సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పాలసోమయ్య మృతి చెందగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, జిల్లా నాయకులు పాను గంటి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్, బత్తుల కరుణాకర్, భాను ప్రకాష్ యాదవ్, మండల జనరల్ సెక్రెటరీ నాతి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న, లక్ష్మీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ రావుల సత్తయ్య, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కల్లెట్లపల్లి రమేష్, ముదిరెడ్డి శేఖర్ రెడ్డి, బొంద కొల్ల సురేష్, భాష మల్ల సుందరయ్య, యాకయ్య, యాదగిరి, ఇమ్మానియేల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

**సంక్షేమ వసతిగృహాల్లో తల్లిదండ్రులతో సమావేశం**

**కోదాడ తహసీల్దార్ వాజిద్ అలీ**

కోదాడ టౌన్,సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి):





ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ తెలిపారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ ఎస్సీ(ఏ) బాలుర హాస్టల్, ఆనంత గిరి రోడ్డులో గల బాలుర ఎస్సీ (బి) వసతి గృహాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని అన్నారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గమనించి వసతి గృహంలో జరిగే సమావేశలకు తరచూ హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ కు దీటుగా ఎంతో ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్ లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో వార్డెన్లు బి ప్రభాకర్, దేశబోని సైదులు, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ఉపాధ్యాయులు ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుకు తప్పని నిరీక్షణ.!

## – కొత్తపల్లి సహకార సంఘం వద్ద భారీ క్యూ లైన్



**హాలియా,సెప్టెంబర్13(ప్రజా జ్యోతి) :**

రైతులకు యూరియా కోసం నిరీక్షణ తప్పడం లేదు. తెల్లవారుజాము నుండే సొసైటీ ముందు రైతులు క్యూ లైన్లో నిరీక్షణ చేసినా ఫలితం దక్కడం లేదు.గత రెండు వారాలుగా యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొత్తపల్లి సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు తెల్లవారుజామునుండే క్యూ లైన్ లో నిల్చున్నారు.శనివారం కొత్తపల్లి సంఘానికి రెండు లారీల యూరియా వచ్చిందన్న విషయం తెలియడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు.స్టాక్ వచ్చిన ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున ఇచ్చినట్లు సంఘం అధికారులు తెలిపారు.వచ్చే కొద్దిపాటి యూరియా కోసం వారు బారులు తీరడంతో పోలీసుల సహాయంతో యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది.వచ్చిన యూరియా అందరికీ సరిపోక రైతులు ఆవేదనతో వెను తిరగాల్సి వస్తుంది.ఇదే పరిస్థితి ప్రస్తుతం అనుముల మండల పరిధిలోని సహకార సంఘాలు హాలియా పట్టణంలోని ఫర్టిలైజర్స్ వద్ద ఎదురయింది.రైతులు మాట్లాడుతూ వరి నాట్లు వేసి నెలరోజులు కావస్తున్న యూరియా అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పొలం పనులు వదులుకొని యూరియా కోసం సహకార సంఘాల వద్ద వందలాదిమంది రైతులు పడి కాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని వేడుకుంటున్నారు.ప్రతిరోజు యూరియా కోసం నానా తిప్పలు పడుతున్న వ్యవసాయ శాఖ మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని వారు వాపోతున్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి ):**

ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చాలా అవసరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరికల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నార్కట్ పల్లి మండల కేంద్రానికి సంబంధించిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బింగి కొండయ్య, తిరుగుడు రవి యాదవ్, జిల్లా పృథ్వీరాజ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, భరత్ గౌడ్, మల్లేష్, పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడికి ఆపదలో ఆర్థిక భరోస



**నాగారం సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని వర్ధమానుకోట జిల్లా పరిషత్ పాఠశాలలో 2000బి2001 సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన విద్యార్థులు తన తోటి స్నేహితుడు పేరబోయిన గూడెం గ్రామస్తుడు కె పక్కి హమ్మద్ గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాక కాలు , చేయి విరిగి ఇబ్బంది లో వున్నారని తెలుసుకున్నా చిన్ననాటి మిత్రులు %బూాజ% 2000 -01, 46,000 వేయిల రూపాల నగతు ఆర్థిక సహాయాన్ని అందజేసినారు.ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకుని మెరుగని చికిత్స చేయించుకోవాలన్నారు. స్నేహితునికి అన్ని సమయాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమం లో స్నేహితుల బృందం జెట్టి వెంకన్న, ఈదుల అరుణ్, దర్శనం రమేష్ , మేడి మల్లేష్, ప్రవీణ్,పొత్తులురచారి, కృష్ణ, సోమాచారీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని నాగారంలో ఏర్పాటు చేయాలి

నాగారం సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి.



2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చిలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల ను నాగారం మండల కేంద్రంలో నిర్వహించాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ గుంట కండ్ల ముకుందారెడ్డి కోరారు. నాగారం మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మండల విద్యాధికారి వాసం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మండలంలో 06 జడ్పీహెచ్ఎస్, మోడల్‌స్కూల్,ప్ కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పది పరీక్షలు రాసేందుకు తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి మండలాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. నాగారం మండల కేంద్రంలో ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రం లేక విద్యార్థులు దూర భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి పది పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ రీయింబర్స్ మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి...

### మట్టిపల్లి వెంకట్ యాదవ్ బిఆర్ఎస్వి నాయకులు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 13, (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్ మెంట్ ను విడుదల చేయాలని బిఆర్ఎస్వి నాయకులు మట్టిపల్లి వెంకట్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాతూ... రాష్ట్రం లో ఫీజు రియింబర్ మెంట్ 10 వేల కోట్లు రూపాయల బకాయి వుందని వాటిని విడుదల చేయకుంట ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. వాటిపై ఇప్పటికే ఈ ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ విడుదల చేయడం లో నిర్లక్ష్యం వహిస్తూ దని ప్రైవేట్ కళాశాలలు కూడా బంద్ కు పిలుపు నిస్తున్నాయని ఇదే జరిగితే దరిదాపు 10లక్షల మంది విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం రాష్ట్రం లో విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనను కొనసాగిస్తుందని ,రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం అయింది ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యార్థుల కు ఇవ్వాల్సిన స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణి

వలిగొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి) మండలంలోని పహిల్వాన్ పురం కు చెందిన గంగదారి బిక్షపతి, బండారి మీనమ్మలకు అదే గ్రామానికి చెందిన ఏ జె ఆర్ ఫౌండేషన్ ఏపీనేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులని శనివారం ఫౌండేషన్ సుభ్యులు బాధితులకు అందజేశారు.ఈ వృద్ధులకు గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల సరుకులు అందజేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.



## సాదాబైనామా క్రమబద్ధికరణ చేసి రైతుల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకున్న రేవంత్ రెడ్డి సర్కార్:ఊట్కూరి వేమన్ రెడ్డి కొండ మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**మల్లేపల్లి, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి)**



రైతన్నకి ప్రభుత్వాలు ఎంత చేసిన ఏమి చేసిన తక్కువే అని.. సాదాబైనామాకు క్రమబద్ధికరణ చేసి రైతులపట్ల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని కొండ మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి కొనియాడారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్ధికరణ తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే అటకకెక్కిందిని ఇటీవల సాదా బైనామా క్రమబద్ధికరణకై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా రెండు ఏండ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికల కి ముందు ఇచ్చిన హామీలని ఒకటోకటిగా నెరవేర్చుతూ ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిలబెట్టుకొంది అని... సాదా బైనామా క్రమబద్ధికరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోర్ -2025 భూభారతి చట్టాన్ని తీసుకోచ్చి సెక్షన్ -6, సబ్ సెక్షన్ -1 ద్వారా దరఖాస్తులు క్రమబద్ధీకరణ అవకాశం కల్పించింది అని అన్నారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్ధికరణకి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచి పోయింది అని గుర్తు చేశారు.ఈ సాదా బైనామా క్రమబద్ధికరణ కార్యక్రమం ద్వారా రాష్టం లోని దా దాపు 9 లక్షల 80 వేల మంది చిన్న.. సన్నకారు రైతులకి లబ్ధి చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు.

# కేజీబీవీ పాఠశాలలో హిందీ భాషా వార్షికోత్సవం

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**




మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో హిందీ భాష వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో హిందీ భాష యొక్క ప్రాధాన్యతను గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రసంగించిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించినటువంటి సంస్కృతి కార్యక్రమాలు ప్రకృతి ఆఫ్ పోటీలు పాటల పోటీలు, టీఎల్ఎం ప్రదర్శన అద్భుతంగా కొనసాగింది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు స్థానిక కేజీబీవీ పాఠశాల ఎస్ఓ శ్రీమతి ఆసియా జబీన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క అద్భుత ప్రదర్శనను సంస్కృతి కార్యక్రమాలు హిందీ భాషలో నిర్వహించడం చాలా గర్వకారణం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల హిందీ ఉపాధ్యాయిని షాహిన్ సుల్తానాను అభినందిస్తూ విద్యార్థులు అందరూ కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులు మరియు హిందీ భాష జిల్లా రిసోర్స్ పర్సన్ అయినటువంటి జి ఆనంద భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు భాషా నైపుణ్యాలను సామర్థ్యాలను సాధించాలని విద్యార్థుల్లో నైతిక విలువలు దేశభక్తి పెద్దలపట్ల గౌరవభావం తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధనలో విద్యార్థులు తమ దృష్టి సారించాలని, మంచి అలవాట్లను పునికి పుచ్చుకొని, భవిష్యత్తులో కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి అని చెప్పేసి విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగింది. ఆనంద భాస్కర్ సార్ ను పాఠశాల ఎస్.ఓ మరియు టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎన్ సునీత, పి మనీ,పి భాగ్యలక్ష్మి, వి కళావతి, టి శ్రీలత, వై జానకి, కె జానకి, అమృతమ్మ, అకౌంటెంట్ ,క్రాఫ్ట్ ,కంప్యూటర్, మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, కేజీబీవీ పాఠశాల స్టూడెంట్స్ పాల్గొన్నారు

# మాజి కౌన్సిలర్ ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి




**భువనగిరి,సెప్టెంబర్ 13**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం,హుస్నాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు,32 వ వార్డు కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి,తండ్రి గోమారి ఆది రెడ్డి మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేసి,అంతిమ యాత్ర లో పాల్గొన్నభువనగిరి మాజీ ఎమ్మెల్యే %d%బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తో పాటు పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాగారం సూరజ్,పెంట నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# 15 తారీకున జరిగే మహా ధర్నాని జయప్రదం చేయండి....

**మోతె సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి ):**

పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 15న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా నాయకులు మారుపంగు రామాంజి మాదిగ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్ పెరగాలని మహా ధర్నాకు మండల పరిధిలోని పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు ఉపాధ్యక్షులు పాల్గొని మోతె మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మోతె మండల అధ్యక్షుడు బైరుపంగు విజయ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి, అధ్యక్షుడు, బొల్లి కొండ వెంకన్న, మాదిగ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు, బొర్ర సునీల్ మాదిగ, ఎమ్మెస్పీ, ప్రధాన కార్యదర్శి, గుల్ల ఎల్లయ్య మాదిగ, ఉపాధ్యక్షుడు, ములకలపల్లి శీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు, దైద శ్రావణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి కుటుంబాలకు ఆర్థిక సాయం

**శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో**

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్**

**మునుగోడు, సెప్టెంబర్, 13, (ప్రజా జ్యోతి)**



మునుగోడు నియోజకవర్గం లోనికోతులారం గ్రామనివాసి ఏపూరి ఎల్లమ్మ అకాల మరణ వార్త తెలుసుకున్నతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ తమ వంతు వారి కుటుంబానికి రూ.5,000/- మరియు ఒక్క క్వింటాల్ బియ్యం అందచేసారు.వారితోపాటు గ్రామ ల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాల జంగయ్య వారి కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ ఏపూరి యాదయ్య, కొందూరి నరసింహ, జాజుల మల్లేష్, ఏపూరి గండయ్య, ఏపూరి లచ్చయ్య, నల్లవెల్లి కృష్ణయ్య,ఏర్పుల అంజయ్య, జాల యాదగిరి,జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, జాజుల వెంకటేష్ (%జీఎ%), ఏపూరి వీరేందర్, ఏపూరి రమేష్, ఏపూరి వీరయ్య, ఏపూరి కిరణ్,మరియు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ జన్మదినంన "ఆరోగ్య శిబిరాలు"



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకుని ప్రతి గ్రామంలో బిజెపి శ్రేణులు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నర్సోత్తమ్ హాజరై మాట్లాడుతూ బిజెపి శ్రేణులు ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి మహిళలు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ గోదాసు లావణ్య కో కన్వీనర్ మేకల చక్కారెడ్డి, పల్లెకాడి బసవయ్య, స్వచ్ఛభారత్ కన్వీనర్ వైరు వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, నోముల గణేష్, చిలువేరు సాయిలు, సీత లక్ష్మయ్య, దోసపాటి అంజయ్య, ముద్దం హరీష్, గంగాదేవి విజయ్, ఉప్పునూతల శ్రీశైలం, గంగాదేవి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

**నాంపల్లి, సెప్టెంబర్,13(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో తల్లిదండ్రుల సమక్షంలో హాస్టల్ వార్డెన్ జయరాం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ లో చదివే విద్యార్థులకు నైతిక విలువలు బాధ్యత పెంపొందిస్తాయన్నారు.హాస్టల్లో ఉండి చదువుకున్నవారు ఎంతోమంది ఉన్నతాధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా అయ్యారని తెలిపారు.ఎస్సీ బాలుర వసతి గృహంలో సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుసిపాక ప్రసాద్, గజ్జల సత్యనారాయణ, గాదెపాక సైదులు, గద్దం శ్రీను స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణగూడెంలో సాఫీగా యూరియా పంపిణీ

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని నారాయణ గూడెం పిఏసిఎస్ ను సందర్శించిన పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ రైతులు యూరియా కోసం భారీగా నారాయణ గూడెం పిఏసిఎస్ కార్యాలయం వద్ద రైతులు బారులు తీరడంతో యూరియా పంపిణీ సజావుగా జరిపించేందుకు ఎస్సై గోపికృష్ణ పోలీస్ సిబ్బందితో వెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ జరిపించినారు. మండలంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న యూరియా కొరత వలన రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తోపులాటలు గందరగోళంతో పంపిణీ కష్టంగా మారిన తరుణంలో పెన్ పహాడ్ ఎస్సై తీసుకున్న చర్యలతో ఇప్పుడు యూరియా పంపిణీ సాఫీగా జరిగిందని పలువురు రైతులు ఎస్సై ని అభినందించినారు.

# పోరాట యోధుల స్ఫూర్తితో బలమైన పోరాటాలు








## కామ్రేడ్ కన్నెకంటి రంగయ్య అంతిమ యాత్రలో పాడే మోసిన జూలకంటి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

పీడిత ప్రజల కోసం ఆనాడు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాల వృధా కానీవ్వమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కన్నెకంటి రంగయ్య అంతిమ యాత్ర శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడమండలంలోని యాద్గారిపల్లి గ్రామంలో నిర్వహించారు. రంగయ్య పార్థిహదేహ%శీ% పై ఎర్ర జెండా కప్పిన జూలకంటి,అంతిమయాత్రలో పాడేమోసి నివాళ్ళు అర్పించారు. నియోజక వర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తుది కన్నీటి వీడ్కోలు అర్పించారు. ఈసందర్భంగా గ్రామంలో జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ భూస్వాములు,రాజాకార్లు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేదల పక్షాన రంగయ్య పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఎర్రజెండా చేపట్టిన ఉద్యమాలలో దళ కమాండర్ గా పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక చోట్ల జరిగినపోరాటాలలో కన్నెకంటి రంగయ్య ప్రత్యక్షంగా పాల్గొని పేదల సమస్యలుపరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అజ్ఞాతం, జైలు జీవితాలను గడిపి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాటాలు చేశారన్నారు. పెత్తందారులకువ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించి, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తు చేశారు. నాటి ఉద్యమంలో రంగయ్య ధైర్య శాలీగా వ్యవహరించేవారని ప్రతి పోరాటంలో ఆయన ముందుండి నడిపేవారని చెప్పారు. రంగయ్యఆశయ సాధన కోసంకార్యకర్తలకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన పోరుబాట సాగించాలని అప్పుడే అమరులకు నిజమైన నివాళులు అని అన్నారు. రంగయ్యకుపలువురు నివాళులు:- కన్నెకంటి రంగయ్య మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,సానుభూతిపరులు నివాళులు అర్పించారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఫోన్లో సంతాపం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, చౌగాని సీతారాములు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, అయూబ్, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్,తదితరులు సంతాపం ప్రకటించారు.

## మా బృందావనపురం గ్రామానికి ఫిల్టర్ నీళ్లు ఎప్పుడు అందిస్తారు అంటు ఖాళీ బిందెలతో మహిళల నిరసన...

**నడిగూడెం, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:**

మా బృందావనపురం గ్రామానికి మంచినీళ్లు ఎప్పుడు అందిస్తారఅని మీ ఎన్నికల హామీ నెరవేర్చురా అని మహిళలు కోరుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు శనివారం సిపిఎం ప్రజా పోరుబాట సర్వేలో భాగంగా బృందావపురం గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ 2009లో అప్పటి ఎమ్మెల్యే నేటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీ జైపాల్ రెడ్డి , వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారని కొంతకాలం నడిచిన తర్వాత మూతపడిన దాన్ని అప్పటి సర్పంచులు బాగు చేపించారని నీ నిర్వహణ లోపంతో మళ్లీ మూతపడిందని ఎన్నికలలో ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో గెలిచిన వెంటనే బాగు చేపిస్తానని హామీ ఇచ్చారు హామీని వెంటనే అమలు చేయాలని గ్రామంలోని మహిళలు ఖాళీ బిందెలతో వాటర్ ప్లాంట్ వద్ద నిరసన తెలియజేశారు అని ఎన్నికలలో గ్రామం నుంచి భారీ మెజార్టీ ఇప్పించి గెలుపుకు సహకరించామని మీరిచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని బెల్లంకొండ సత్యనారాయణ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ని డిమాండ్ చేశారు. గ్రామంలో కుక్కల బెడద కోతుల బెడద తీవ్రంగా ఉందని అంటువ్యాధులు రాకుండా చూడాలని వీధి దీపాలు వేయాలని తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు బొడ్డు వెంకటనారాయణ, శాఖ కార్యదర్శి ముసుకు వీరస్వామి, నారగాని కనకమ్మ, నారగాని నరసమ్మ, లక్ష్మి, రమణ, కుక్కడపు సాలమ్మ,బొల్లి పద్మ, శారద, మాధవి, బొల్లి గోవిందమ్మ, చేపల నరసమ్మ, మామిడి కనకమ్మ, గుండు రాములమ్మ, బొల్లి ఎంకన్న, కాసాని రాములు, వేముల అంజయ్య, కాసా వెంకన్న, బొల్లి సాలయ్య తదితరులు పాల్గొన్నారు..



## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ఈ నెల 15 నుంచి 20 వరకు కౌన్సిలింగ్**

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల**

**సూర్యాపేట రూరల్ ,సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపుల్లో మిగిలిన ఎస్సీ సీట్లను భర్తీ చేయుటకు ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీలో ఎంపీసీ, ఎంఎస్ డీఎస్, బిజెడ్ సీ, ఎంజెడ్ సీ గ్రూపులలో మిగిలిన ఎస్సీ సీట్లు భర్తీకై స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తీసుకొని ఈ నెల 15 నుండి20 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో జరిగే కౌన్సిలింగ్ కి హాజరు కావాలని తెలిపారు. టీసీ, బోనీఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్,ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,దోస్త్ ఐడి సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో నూతన డెస్క్ బెంచీలు

**శాసనసభ్యులుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**సొంత నిధులతో పేద విద్యార్థులకు ప్రైవేట్**

**స్కూల్ కు దీటుగా డిస్క్ బెంచీలు**

**అందించడం జరిగిందికొత్త బెంచీలపై**

**కూర్చుని మురిసిపోతూ విద్యార్థులు**

మునుగోడు, సెప్టెంబర్, 13, (ప్రజా జ్యోతి)

మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు స్వయంగా తెలుసుకో గ్రామాలలో మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకారం చుట్టారు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బెంచీలు సరిగా లేవని తెలుసుకొనివిద్యార్థులు కు త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.. అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చు ( 7 లక్షల రూపాయల




వ్యయం ) తో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు.. కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు..

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి

## ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,2,74,007,క్యూసెక్కులు,

## ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా,2,23,564,వేల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల

## ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 589.70 అడుగులు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది,శనివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 7 క్రస్ట్ గేట్లను తెరిసి,నీటిని సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 2,74,007,క్యూసెక్కుల వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది,



శనివారం సాగర్ ప్రాజెక్టు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసిన అధికారులు, ఇందులో 24 గేట్లు ఐదు అడుగులు,రెండు గేట్లు పది అడుగుల ద్వారా 2,23,564 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం589.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.1486,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 6,325,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32,399,క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400,క్యూసెక్కులు ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో 2,74,007 క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

# గురుకుల పాఠశాల విద్యార్థులు,కబడ్డీ,కోకో వాలీబాల్,క్రీడా పోటీలలో ప్రతిభ

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు కబడ్డీ,కోకో,వాలీబాల్,క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,రవికుమార్ అభినందిం చారు,శుక్రవారం



గర్నెకుంట గ్రామంలోని సెయింట్ థామస్ పాఠశాలలో జరిగిన,ఎస్ జి,ఎఫ్ఐ,మండల స్థాయి,కబడ్డీ,కోకో, వాలీబాల్, క్రీడా పోటీలలో నాగార్జునసాగర్గురుకుల పాఠశాల,మరియు కళాశాల విద్యార్థులు,పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,బహుమతి, పథకాలను,సాధించి విజేతలుగా నిలిచారు, ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు కబడ్డీ,కోకో,వాలీబాల్,క్రీడా పోటీలలో విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణం,ప్రతి విద్యార్థి విద్యతోపాటు, క్రీడా పోటీలలో కూడా రాణించాలి,మీరు సాధించిన ఈ విజయం ఒక ప్రారంభం మాత్రమే.భవిష్యత్తులో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి,అని అన్నారు, క్రీడలో విజయం సాధించిన విద్యార్థులు.కబడ్డీ అండర్ 17 విభాగంలో మొదటి బహుమతి,అండర్ 14 విభాగంలో ద్వితీయ బహుమతి,కోకో అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి,అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతి,వాలీబాల్ అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతి సాధి ంచడమే కాకుండా తిరుమలగిరిలో జరగబోయే నియోజ కవర్గస్థాయి క్రీడలకు అధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినంది ంచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండలో నూతన బజాజ్ షోరూం- 2 ప్రారంభం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఎల్వి పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన



బజాజ్ షోరూం 2 ను కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు మరియు భవనాల శాఖల మంత్రి ప్రారంభించి మాట్లాడారు.. ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఇతరత్రా పరికరాలు నాణ్యమైన చౌక ధరలకు లభించును అని ఈ అవకాశాన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రజలు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం యజమాని సోమిరెడ్డి, బజాజ్ యజమాన్యం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అవసరమైన చోట 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర వ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన ఏ ఆర్ డి ఎస్ పి రెసిడెన్సి క్వార్టర్స్, సీఐ, ఎస్ఐ క్వార్టర్లను, శిశువిహార్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ ను తొలగించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్లను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అవసరమైన చోట 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్లయితే గుర్తించి వాటిని స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదేశించారు. నల్గొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున త్వరలోనే ఈ కార్యాలయాన్ని కూలగొట్టి దాని స్థానంలో కొత్తది మంజూరు చేయిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి డిఎస్పి కార్యాలయంతో పాటు, ఏ ఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నందున వాటికి కూడా మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు పనిచేస్తారని, అలాంటివారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హింసను నిర్మించి శాంతియుత వాతావరణం నెలకొల్పడంతో పాటు, సమాజంలో మత్తుమందుల నిర్మూలన కు పోలీసులు కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మత్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ జి ఇక్బాల్, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏ సి పి మౌనిక, ఇతర పోలీసు అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రామన్నపేట కోర్టులో లోక్ అదాలత్ ద్వారా 491 కేసులు పరిష్కారం

రామన్నపేట, సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి

రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 491 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి లు కలిసి కోర్టు హాల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 107, ప్రీ లిటికేషన్ కేసులు 32, భూ వివాద కేసులు 04, ఇతర పిట్టి కేసులు 348 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు బిజెపి మతం రంగు పూస్తుంది....!

### – సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బంటు విటి



మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 13,( ప్రజాజ్యోతి ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతం రంగు పూసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి లో శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు దేవరకొండ రాములు స్థూపం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నంకొనసాగిస్తుందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నిజాం కు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల భూస్వాముల పెత్తందార దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలన్నారు. ఈ పోరాటంలో 4500 మంది వీరులు అమరులైనారని, రావి నారాయణరెడ్డి, మగ్దుమ్ మోహినిద్దీన్, బద్దం ఎల్లారెడ్డి లాంటి అనేక మంది అమర వీరులు పోరాటాలకు పిలుపునిచ్చి దున్నేవానికి భూమి కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 10 లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కి ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వంమతాల పేరుతో మారణ హెూమాలు సృష్టించే ప్రయత్నాలు ఉపసంహారించుకొని పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మద్దిరాల రంగారెడ్డి,మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్,రైతు సంఘ నాయకుడు బిల్లా కనకయ్య, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్,గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, వల్లంపట్ల వెంకన్న,యాదగిరి,ఎర్రబోతు పద్మ,డి శాంతి,ఎస్కే షమీం, గువ్వలమట్టయ్య, ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, సులోచన, దేవరకొండ ఆశమ్మ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సీపీ యువ నాయకులు సగ్గు శ్రీకాంత్ రెడ్డి మృతి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**



మండలంలోని హైదర్ పూర్ గ్రామానికి చెందిన వైయస్సార్ సీపీ యువ నాయకులు సగ్గు శ్రీకాంత్ రెడ్డి (38) శనివారం రోజున అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయ ులు అలుముకున్నాయి. తన స్నేహితులు శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ రెడ్డి మృతికి చింతిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నేడు పలు గ్రామాల విద్యుత్ సరఫరాలో అంతరాయం

### –ఎ ఇ అబ్దుల్ హబీబ్

**దామరచర్ల,సెప్టెంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల పరిధిలోగల తిమ్మాపురం, కల్లేపల్లి, పడమటి తండా ఫీడర్ల కింద ఉన్న గ్రామాలకు ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరచర్ల విద్యుత్ శాఖ ఏఈ అబ్దుల్ హబీబ్ శనివారం తెలిపారు. సబ్ స్టేషన్ కి 33కేవీ లైన్ షిఫ్టింగ్ పని చేస్తున్నందువలన, ఆయా గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## కిడ్స్ ప్లే జోన్ ప్రారంభం

**చిన్న పిల్లలు ఇంట్లో సెల్ ఫోన్ వీక్షిస్తూమానసిక సమస్యలతోఇబ్బందులు పడకుండా**


**చిన్నారులు మానసికంగా శారీరకంగా దృఢంగా మారడానికి**

**ప్లే జోన్ల వల్ల పిల్లల్లో ఆటలలో నూతన ఉత్తేజంతో విద్యలో ముందుంటారు**

**ఆడిషనల్ ఎస్పీ రమేష్ రెడ్డి , డిఎస్పి శివరామిరెడ్డి**

**నల్గొండ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**

నలగొండ పట్టణ కేంద్రంలోని ఎల్ పి టి మార్కెట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఆరశాల కిడ్స్ ప్లే జోన్ ను శనివారం నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ రెడ్డి మరియు డిఎస్పి శివరాం రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి తమ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులు మానసికంగా శారీరకంగా దృఢంగా మారడానికి ఈ ప్లే జోన్ ఎంతో ఉపయోగపడుతుందని నిత్యం చిన్నపిల్లలు ఇంట్లో సెల్ ఫోన్లను వీక్షిస్తూ మానసిక సమస్యలతో సతమతమవుతున్నారని తల్లిదండ్రులు చిన్నారులను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఇలాంటి ప్లే జోన్ల వల్ల పిల్లల్లో ఆటలపై ఆసక్తి ఏర్పడి నూతన ఉత్తేజంతో పాఠశాలలో విద్య మరియు ఆటపాటలతో ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరశాల ప్లే జోన్ నిర్వాహకులు గోలి పావని ప్రభాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నలగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ తుమ్మరిగొటి మాధురి వడ్డే వీరారెడ్డి వడ్డే లింగారెడ్డి వడ్డే కేశవరెడ్డి మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**నాంపల్లి, సెప్టెంబర్,13(ప్రజా జ్యోతి):**

అక్రమ డిప్టేషన్ కు పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారి పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో అక్రమంగా దాదాపుగా 18 మంది ఉపాధ్యాయులను అక్రమంగా వర్క్ అడ్జస్మెంట్ జీ.వో నెంబర్ 25 కు భిన్నంగా జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి విద్యార్థుల భవిష్యత్తు కొరకు కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కొరకు వారు పనిచేస్తున్న పాఠశాలలో అవసరం ఉన్నప్పటికీ వారిని అక్కడ పని చేయకుండా పీ.ఏ.పల్లి, చందంపేట, నాంపల్లి, కొండమల్లేపల్లి, శాలిగౌరారం, అడవిదేవులపల్లి, చండూరు,నార్కెట్పల్లి, గుర్రంపోడు మొదలైన మండలాల నుండి నల్లగొండకు దగ్గరగా ఉన్న పాఠశాలలకు అవసరం లేకున్నప్పటికీ డిప్యూటేషన్ వేశారు. సోమవారం రోజు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి నర్సింలగూడం విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు వచ్చి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ డీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ డిప్యూటేషన్లు పై పంపిన ఉపాధ్యాయులను, హెచ్ఎం లను తిరిగి యధావిధి స్థానానికి పంపించాలని ఆర్డర్ వేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్దుబాటు జీ.వో 25 ను పాటించాలని లేకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులగూడెం విద్యార్థులు వారి తల్లిదండ్రులు యువజన సంఘాల వాళ్ళు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన జావిద్ ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 13, ( ప్రజాజ్యోతి ):**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం - సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్ డి పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియాయూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగామిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మస్జీద్ సరాయే మీరాలంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్,ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహీద్ లు మాట్లాడుతూ ముస్లింవాద సాహిత్యం–సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసీస్ సమర్పించి తొలి సారి పి.హెచ్.డి పట్టా పొందడం అభినందనీయమని అన్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు. రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల విద్యా భివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జహాంగిర్ అలీ, ఎం.ఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్,నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయిూద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.



# మున్సిపల్ కోర్టులో లోక్అదాలత్ ద్వారా 1377కేసులు పరిష్కారం

**- లోక్ అదాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు**




**నిడమానూరు, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి )**

:నిడమానూరు మున్సిపుల్ కోర్టు పరిధిలో మొత్తం 1377 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నిడమానూరు మున్సిపుల్ సీనియర్ సివిల్ జడ్జి టి.స్వప్న కోర్టు హల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. నిడమనూరు జ్యుడిషియల్ పరిధిలో రాజీపడిన కేసులు 27, నేరము ఒప్పుకున్న కేసులు 126,డ్రంక్ %డ%డ్రైవ్ కేసులు 522,పిట్టి కేసులు 702, పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ టి స్వప్న మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితుల్లో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజిమార్గమే రాజామార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ అదాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు బార్ సెక్రెటరీ ఉన్న చిన్న వీరయ్య , అడ్వకేట్ లు వినోద్, వెంకన్న నాయక్, జార్జి రవి, మట్టయ్య, సతీష్, రవి ,వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**భువనగిరి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క అశోక్ సోదరుడు బాత్క నవీన్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మృతుని కుటుంబాన్ని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతీకం లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అనాజిపురం మాజీ సర్పంచ్ అశోక్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కాల్షియంతో కూడిన ఆహారంతోనే ఎముకల్లో దృఢత్వం

## 18 సంవత్సరాల పైబడిన వారికి బిఎంఐ టెస్ట్ ద్వారా బోన్ డెన్సిటీ రిపోర్ట్

## హెల్తీ డైట్ తోనే సంపూర్ణ ఆరోగ్యం

## గన్యానాయక్ తండావాసులకు ఎఎస్ జి హెల్త్ కేర్ డాక్టర్ ఐశ్వర్య సూచన



**దేవరకొండ , సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ రోజు కాల్షియంతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఎముకల్లో దృఢత్వం పెరుగుతుందని, హెల్తీ డైట్ పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఎఎస్ జి హెల్త్ కేర్, హైదరాబాద్, వైద్యురాలు ఐశ్వర్య అన్నారు. శనివారం దేవరకొండ మండలం గన్యానాయక్ తండా లో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మరియు యశోద హాస్పిటల్ మలక్పేట హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కిషన్ నాయక్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో తోటి వైద్య బృందంతో కలిసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు చేశారు. 18 సంవత్సరాల పైబడిన వారికి బిఎంఐ పరీక్షలు నిర్వహించి ఎముకల దృఢత్వాన్ని సూచించే బోన్ డెన్సిటీ రిపోర్టు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎముకల దృఢత్వం కోసం రోజులో కనీసం 8 నుండి 10 గ్లాసుల వరకు నీటిని త్రాగాలని, ఎముకల దృఢత్వం కోసం వాకింగ్, రన్నింగ్, జాగింగ్ లతోపాటు వెయిట్ లిఫ్టింగ్ లాంటి ఎక్సర్సైజులు చేయాలని చూపించారు. కాల్షియం అధికంగా ఉండే చేపలు, చికెన్, నట్స్, పాలు, కూరగాయలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకల్లో దృఢత్వం పెంచవచ్చని తెలిపారు. క్యాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాల్సిన మోతాదు విషయాల గురుంచి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ద్వారా రూపొందించిన డైటరీ సప్లిమెంట్ ఫ్యాక్ట్ షీట్ ను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎముకల్లో బలహీనత కలిగిన వారు వైద్యులను సంప్రదించి వైద్యుల సలహాలు, సూచనలు మేరకు హెల్తీ డైట్ పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఆర్థోపెడిక్ డాక్టర్ ఐశ్వర్య వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు, యశోద హాస్పిటల్ మలక్పేట్ హైదరాబాద్ వైద్య బృందం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలి

## ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు

## జాతీయ లోక్ ఆధాలత్లో 87 కేసులు పరిష్కారం

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 13, ( ప్రజాజ్యోతి ):**

దీర్ఘకాలంగా పెండింగ్ లోవున్న కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని ఐదవ జిల్లా అదనపు జడ్జి వేణు అన్నారు.శనివారం స్థానిక కోర్టు సముదాయం లో ఐదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి. వేణు అధ్యక్షతన జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో రైస్ మిల్లు వివాదాన్నిరాజీమార్గం ద్వారా పరిష్కరించారు. లోక్ అదాలత్ ను ప్రారంభిస్తూ అదనపు జిల్లా జడ్జి వేణు మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్థుల చుట్టు తిరిగి ఆర్థికంగా నష్టపోవడం,మానసికంగా, ఆరోగ్య పరంగా కృశించి పోకుండా రాజీమార్గం ద్వారాపరిష్కరించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ అవార్డు, తీర్పు అంతిమమని ఆయన అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికీ న్యాయ అధికార సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం అందుస్తామని ఆయన అన్నారు. అదనపు జిల్లా కోర్టులో జడ్జి వేణు, సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ వారి వారి కోర్టుల్లో లోక్ అదాలత్ సివిల్ క్రిమినల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకు కేసులు 62, పెట్టి కేసులు 25 పరిష్కరించారు. ఆదాలత్ లో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ. భూపతిరెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ రఘురామారావు, పబ్లిక్ ప్రాసెక్యూటర్ దీపారాణి, సుధాకర్, ఆడాలత్ సభ్యులు ఎస్ఆర్ ప్రభాకర్, డి. రాజశేఖర్, ఎం. మల్లేష్, కె. వెంకన్న, డి.మల్లేష్, కె. రామకృష్ణ, కె గంగభవాని, ఎం. కుమార్ రెడ్డి, కె.శ్రీనివాస్, జె.సుష్మిత, న్యావాదులు వేణుగోపాల్, జె.శ్రీనివాస్, పద్మయ్య, మందసైదులు, ఆర్. భాస్కర్ నాయుడు లు పాల్గోన్నారు.



# ఆపదలో వున్నవారికి చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్న హస్తం

## చార్లెట్ హోం సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు జాటోత్ డేవిడ్ రాజు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)

:స్థానిక పాలకీడు మండలం కేంద్రం మీగడం పాడు తండా గ్రామం లో ఇటీవల కాలంలో భూక్యా కరుణాకర్(45) గుర్తు తెలియని మోటార్ వాహనం తన కుమారుడు సొలొమోను(18) రూపావత్ ప్రేమ్ కుమార్(32) వాహనం ను రాత్రి సమయంలో యాక్సిడెంట్ అయ్యి తీవ్రంగా గాయలపలై రెండు పక్క టెముకలు విరిగినాయి,ఆలాగే ఎడమ చేతి గూడా విరిగిపోగా చాలా డబ్బులు ఖర్చు అయ్యి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు వారి కుటుంబనికి నెలకు సరిపోను నిత్యావసర సరుకులతో పాటు కొంత ఆర్థిక సహాయం ను అందించినారు.ఈ కార్యక్రమం లో ముల్లంగి జాకబ్ రాజు,దుర్గం ప్రభాకర్, పాతకోటి దేవదానం, బానోత్ చందు, భూక్యా సోమల్లీ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్ నందు 5104 కేసులు పరిష్కారం

## సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)

:సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ నందు న్యాయశాఖతో సమన్వయంగా పని చేసి సూర్యాపేట జిల్లా పోలీస్ పెండింగ్ లో ఉన్న కేసుల్లో 5014 కేసులను పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో 666 క్రిమినల్ కేసులు,2156 ఈ-పెట్టీ కేసులు,2282 యం.వి యాక్ట్,డ్రంకన్ డ్రైవ్ కేసులు పరిష్కరించడం జరిగినది అన్నారు.పోలీస్ శాఖ కోర్టులతో సమన్వయంగా పటిష్టంగా పనిచేయడం వల్ల ఈ కేసులు పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు.దీనికోసం ప్రణాళికతో పనిచేసి పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించాం అన్నారు.ఈ లోక్ ఆదాలత్ మొత్తం లో బాగా పనిచేసిన జిల్లా పోలీస్ శాఖ సిబ్బందిని అభినందిస్తున్నాను అని ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ తెలిపారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి





## జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

వలిగొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ (డీఈఓ) అన్నారు.శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ 69వ జిల్లా స్థాయి అండర్ 14 బాల బాలికల కబడ్డీ పోటీలను గ్రామానికి చెందిన బుగ్గ వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ప్రారంభించారు.జిల్లాలోని 17 మండలల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు అన్ని క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు.ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు.గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించి రాష్ట్రస్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ భాస్కర్,ఎస్ఐ యుగేందర్ గౌడ్,మాజీ సర్పంచిలు కొమ్మడి లక్ష్మారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మాధవి,గ్రామపాలనాధికారి సంధ్యారాణి,పంచాయతీ కార్యదర్శి సైదులు,వైద్య సిబ్బంది,గ్రామస్థులు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు





# యూరియా కొరతతో రైతుల ఆగ్రహం ... !!మోతె మండలంలో ఉద్రిక్తత..

మోతె సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలో శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. యూరియా కొరతతో రోజులుగా అల్లాడుతున్న రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పరపతి ఉన్న వారికే ఎరువుల బస్తాలు అందుతున్నాయనే ఆరోపణలతో రైతులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారిపై తీవ్రంగా మండిపడ్డారు. వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో లోపం ఉందంటూ రైతులు గ్రోమోర్ సెంటర్లు, రైతు వేదికలపై రాళ్లతో దాడికి దిగేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కొంతమంది రైతులను సర్దుబాటు చేసిన తర్వాత స్థానిక అధికారిని సురక్షితంగా రైతు వేదికలోకి తరలించి బంధించారు. ఎరువుల సరఫరాలో పారదర్శకత పాటించాలని, రైతులకు సమానంగా యూరియా అందించాలనే డిమాండ్‌తో రైతులు ఆందోళన కొనసాగించారు.. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉన్నప్పటికీ, రైతుల ఆగ్రహంతో గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతోంది.

## శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బచ్చు శ్రీనివాస్

వలిగొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలకేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా బచ్చు శ్రీనివాస్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నాకు అవకాశాన్ని కల్పించిన శివాజీ యువజన సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు, ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్, రేగురి అమరేందర్, కుంభం వెంకటరమణారెడ్డి, కోశాధికారిగా మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, ఉపాధ్యక్షులుగా కూర వెంకటేష్, బుంగమట్ల శ్రీకాంత్, దంతూరి అరుణ్ కుమార్, కీర్తి వెంకటేష్, మైసోల్ల ప్రవీణ్ లను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, అప్పిశెట్టి సంతోష్, గంగాధరి దయాకర్, పిట్టల ఋషికేశవులు, మైసొల్ల రమేష్, మైసొల్ల మత్స్యగిరి, నీరుడు కృష్ణప్రసాద్, డోగిపర్తి సంతోష్, బుంగమట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు కలెక్టర్‌గా హిమాంశు శుక్లా బాధ్యతలు

## జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

**నెల్లూరు,**

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా హిమాన్షు శుక్లా బాధ్యతలు స్వీకరించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కు విచ్చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ విజయ్ కుమార్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికగా, అనంతరం కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హిమాన్షు శుక్లా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హిమాన్షు శుక్లా ను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అనంతరం తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరుమీద ఏర్పడిన నెల్లూరు జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లుగా ఎంతోమంది గొప్పగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటు-పడ్డారని, వారి స్ఫూర్తి తో పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తా మన్నారు. ప్రజా ప్రతినిథులు, ప్రభుత్వ అధికారులు, ఇతరుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా గణనీయమైన పాత్ర పోషించాలని, ప్రభుత్వం చేసే మంచి పనులను అందరికీ తెలియజేయాలన్నారు. 2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా , విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్ గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్ గా, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ మేనేజింగ్ డైరెక్టర్ గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్ గా, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టానని వివరించారు.

# గుంటూరు కలెక్టర్‌గా తమీమ్ బాధ్యతలు

**గుంటూరు**

శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా ఏ. తమీమ్ అన్సారియా ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు . ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో తమీమ్ అన్సారియ గుంటూరు జిల్లా కలెక్టర్ గా నియమింపబడ్డారు .జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించి ,సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు .అదేవిధంగా ఎక్కువ ఫీల్డ్ విజిట్స్ కు ప్రయారిటీ- ఇచ్చి ఫీల్డ్ కు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్థం చేసుకొని సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు

# రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ కు ఘన సన్మానం

**ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రవి నాయక్ ఎన్నిక**

**పార్టీ ని రాష్ట్రంలో బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో పార్టీ ని బలోపేతం చేసి బీజేపీని తిరుగులేని శక్తిగా ఎదగడానికి కృషి చేస్తానని,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శనివారం డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు,నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బిజెపి నూతన కమిటీ



రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ కళ్యాణ్ నాయక్,ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రవి నాయక్,నూతనంగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం నుంచి బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు,పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఘనంగా సాల్వతో సన్మానించారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేసి బీజేపీని తిరుగులేని శక్తిగా ఎదగడానికి కృషి చేయాలన్నారు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు,మరియు,సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని,వారికి అండగా ఉంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో,ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేతావత్ భాస్కర్ నాయక్,తిరుమలగిరి సాగర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్,దన్ కోటి నాయక్,సురేష్ నాయక్, వంశీ నాయక్,శివా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

## విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు

**గుంటూరు,**

మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రిబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుపతి**

పితృ దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పితృ పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పితృ దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పితృ దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాధ్రపదమాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాధ్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పితృ పక్షాల్లో అంటే బాధ్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి.